ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 07.01.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫార్ములా-ఈ కేసులో BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు, తారక రామారావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను రాష్ట్ర హైకోర్టు ఈరోజు కొట్టి వేసింది.

2. రాబోయే ఖరీఫ్ సీజన్ లో నీటిని విడుదల చేయడానికి వీలుగా నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొదటి దశ పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

3. విచారణ ఎదుర్కొంటున్న మొదటిసారి నేరం చేసిన ఖైదీలకు ఉపశమనం కల్పించేందుకు భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023 సెక్షన్ 479 నిబంధనలను అమలు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం కోరింది.

4. హ్యూమన్ మెట న్యూమో వైరస్ వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ స్పష్టం చేశారు.

**CASE:**

ఫార్ములా-ఈ రేసు అవకతవకల కేసుకు సంబంధించి , రాష్ట్ర మాజీ మంత్రి , BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు K తారక రామారావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను తెలంగాణా హైకోర్టు ఈరోజు కొట్టి వేసింది. ఈ కేసులో ఏసిబి రామారావును ఎ-1 గా చేర్చింది. రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ- ACB తనపై నమోదు చేసిన కేసును కొట్టివేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ తారక రామారావు ఈ పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈ విషయమై వాదోపవాదాలు విన్న హైకోర్టు ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఈ

నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ , ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈ విషయంలో దర్యాప్తును ముమ్మరం చేశాయి. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవియట్ పిటిషన్ ను దాఖలు చేసింది.

MIDDAY

**ED:**

మరోవైపు మాజీ మంత్రి తారక రామారావుకు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో ఇప్పటికే ఓసారి నోటీసులు ఇవ్వగా.. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో రామారావు గడువు కోరారు. తాజాగా ఆయన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ క్రమంలో ఈడీ మరోసారి కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చింది.

DESK

**SAGAR DAM:**

రాబోయే ఖరీఫ్ సీజన్ లో నీటిని విడుదల చేయడానికి వీలుగా నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొదటి దశ పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నీటి ప్రాజెక్టుల పనితీరుపై ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నాగార్జున సాగర్ డ్యామ్ మరమ్మత్తులకు సంబంధించి ఐఐటి రూర్కీ నిపుణుల బృందం సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. భారీ , చిన్న తరహా నీటి ప్రాజెక్టుల లింక్ కెనాల్స్ నిర్మాణ పనులను త్వరితంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనుముల చెక్ డ్యామ్ కు పరిపాలన సంబంధిత అనుమతులను జారీ చేశామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కె. జానారెడ్డి, నల్గొండ ఎంపి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

MSL

**NAGARIK SURAKSHA:**

విచారణ ఎదుర్కొంటున్న  మొదటిసారి నేరం చేసిన  ఖైదీలకు ఉపశమనం కల్పించేందుకు భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023 సెక్షన్ 479 నిబంధనలను అమలు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. జైళ్లో విచారణ కోసం వేచి ఉన్న ఖైదీల సంఖ్యను తగ్గించి , విచారణ ఎదుర్కొంటున్న  ఖైదీలకు ఈ సెక్షన్ ఉపశమనం కలిగిస్తుంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ లేఖ రాసింది. ఈ నిబంధన ప్రకారం  మొదటిసారి నేరం చేసిన వారికి కోర్టు విధించిన మొత్తం జైలు శిక్షా కాలంలో మూడింట ఒక వంతు శిక్షా కాలం మాత్రమే శిక్షను ఎదుర్కొని అనంతరం పూచీకత్తుపై విడుదలయ్యే అవకాశం ఉంది.

NSD

**వ్యవసాయ వర్సిటీలో వర్క్ షాప్**

ఆధునిక,  సాంకేతిక పరిజ్ఞానంతో రానున్న రోజుల్లో వివిధ పంటల సాగు బడిని సమర్ధవంతంగా చేయడానికి అవకాశం ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య పేర్కొన్నారు. "వ్యవసాయ ఇంజనీరింగ్" అత్యంత ప్రాధాన్యత గల అంశంగా మారుతోందని  అన్నారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో ఈరోజు ప్రారంభమైన "ఫార్మ్ ఇంప్లిమెంట్స్ అండ్ మిషనరీ" 39వ వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2047 - వికసిత్ భారత్ నాటికి యువతని వ్యవసాయం వైపు ఆకర్షించేందుకు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

పిటిసి, రంగారెడ్డి జిల్లా

**VAISHNAW**

ఈరోజు కేంద్ర ప్రభుత్వ అధికారిక క్యాలెండర్ ను కేంద్ర సమాచార , ప్రసార, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్ భవన్లో ఆవిష్కరించారు. JAN BHAGIDARI SE JAN KALYAN అని ఇతివృత్తంతో ఈ ఏడాది ఈ క్యాలెండర్ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో అశ్విని వైష్ణవి మాట్లాడుతూ... సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే ప్రభుత్వ నినాదాన్ని ప్రతిబింబించేలా ఈ క్యాలెండర్ ను రూపొందించామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం , రైతులు వ్యవసాయం , పేదరిక నిర్మూలన , మహిళా సాధికారత , మౌలిక సదుపాయాలు ,స్వచ్ఛభారత్ తో పరిశుభ్రత స్వచ్ఛత, అలాగే క్రీడలు ఆటలలో ప్రజలపై ప్రభుత్వం చూపిన ప్రత్యేక ప్రభావాన్ని ప్రతి పేజీ ప్రస్తావిస్తుందని మంత్రి తెలిపారు.

NSD

**బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడి**

హైదరాబాద్లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముందు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీకి చెందిన బీజేపీ నేత రమేశ్ బిదూరీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా... యూత్ కాంగ్రెస్ నేతలు హైదరాబాద్, నాంపల్లిలోని బీజేపీ కార్యాలయాన్ని ఈ మధ్యాహ్నం ముట్టడించారు. ఈ నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ నేతలను బీజేపీ కార్యకర్తలు అడ్డుకోవడం ఘర్షణ చెలరేగింది. దీంతో బీజేపీ , కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకరిపై రాళ్లు విసురుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు బీజేపీ కార్యాలయానికి చేరుకుని ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు.

(HYD -PTC)

**KISHAN REDDY:**

ఈరోజు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడిని కేంద్ర మంత్రి , రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసుల సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు కార్యాలయంపై రాళ్లు , కర్రలతో దాడి చేయడాన్ని ఆయన పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హింసాపూరితమైన రాజకీయాలకు పాల్పడుతోందని కిషన్ రెడ్డి ఆరోపించారు.

PN

**HMPV**

HMPV వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ స్పష్టం చేశారు. దేశంలో శ్వాసకోశ వ్యాధుల ప్రస్తుత పరిస్థితిని , అలాగే వాటి నిర్వహణ కోసం ప్రజారోగ్య చర్యల స్థితిపై రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలతో వర్చువల్ గా సమీక్షించారు. ఇన్ఫ్లుఎంజా-లాంటి అనారోగ్యం తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్య కేసులపై నిఘాను పటిష్టం చేసి సమీక్షించాలని రాష్ట్రాలకు శ్రీ వాస్తవ సూచించారు. శ్వాసకోశ వ్యాధుల పెరుగుదల సాధారణంగా శీతాకాలంలోనే కనిపిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. నివారణ చర్యలపై ప్రజల్లో అవగాహన పెంచాలని రాష్ట్రాలకు సూచించారు.

NSD

**మహబూబాబాద్ జిల్లా**

తాగునీటి సమస్య , విలీన గ్రామాల్లో మౌలిక వసతులు , అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలంటూ సిపిఎం పార్టీ ఆద్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... తాగునీటి సమస్యతో పలు కాలనీ వాసులు

తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , మున్సిపల్ విలీన గ్రామాల్లోని ప్రజలకు ఈ.జీ.ఎస్ పనులు లేకపోవడంతో వారి నిత్య జీవితం దుర్భరంగా మారిందని, గ్రామాల్లో మౌలిక వసతులు కరువయ్యాయని అన్నారు.

మహబూబాబాద్ జిల్లా, పి.టి.సి.

**SEIENCE EXHIBITION:**

మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, పోలేపల్లి లోని NMIMS పాఠశాలలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను మంత్రులు దామోదర రాజనర్సింహ , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్ లో 33 జిల్లాలకు సంబంధించిన 2,500 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. శాస్త్ర, సాంకేతిక అంశాల పట్ల విద్యార్థుల ఆసక్తి అనే అంశానికి సంబంధించి ఈ ప్రదర్శన కొనసాగనుంది. పోషకాహారం , వైద్యం, పరిసరాల పరిశుభ్రత, రవాణ సౌకర్యాలు , సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలకు సంబంధించి ఇందులో ప్రదర్శనలు చోటు చేసుకుంటున్నాయి.

PTC, MBN

**FOOD POISIONING:**

కరీంనగర్ జిల్లా కేంద్రం శర్మనగర్ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో ఫుడ్ పాయిజన్ అయి 23 మంది అశ్వస్థతకు గురి అయి ఆసుపత్రిలో చేరారు. వీరిలో 13 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా , 10 మంది డిశ్చార్జ్ అయ్యారు. కాగా , రాత్రి శాఖాహార కూర తినడం వల్ల విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురవ్వడంతో అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఈరోజు పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

పిటిసి, కరీంనగర్

**ఆపరేషన్ స్మైల్ ఆసిఫాబాద్**

బాల కార్మికుల నిర్మూలన , బాలల సంక్షేమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఆపరేషన్ స్మైల్ 11వ విడత కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషిచేసి సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.

పిటిసి, ఆసిఫాబాద్

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 7TH JAN, 2025**
**SDP:HR (Released at 16:41) PAGE NO: 01**

**KISHAN REDDY:** Union Minister and State BJP President Kishan Reddy strongly condemned the attack on the BJP state Headquarters by Youth Congress workers today. He labelled the act as "cowardly" and accused Congress workers of attacking the office with stones and sticks in the presence of police. In a statement issued, Kishan Reddy criticised the Congress party for resorting to violent and partisan politics. PN

**COLD WAVE:** The lowest minimum temperature of 9.8 degrees Celsius was recorded at Medak in the State yesterday night. The Meteorological Centre in a daily weather report said Mist or hazy conditions are likely to prevail during morning hours at isolated pockets in State during the next five days. Minimum temperatures are likely to be normal in the next three days, the report added.PN

**FOOD POISIONING:** Twenty-three students of Mahatma Jyotiba Phule Gurukul School in Sharmanagar in Karimnagar town, fell ill due to suspected food poisoning yesterday night. Of these, 13 students were hospitalized, while 10 received medication and were discharged. The incident occurred after the students consumed a meal of vegetable curry served at the school. By midnight, several students began vomiting, prompting the staff to take immediate action. Additional Collector Prapul Desai visited the school today and reviewed the situation. The condition of students undergoing treatment is stable. PTC/KMN

**HARISH:** Former Minister and senior BRS leader Harish Rao has dismissed allegations linking T Rama Rao to corruption in the Formula E case. He called it a political ploy by Chief Minister Revanth Reddy to divert attention from his failures. Speaking to the media in Hyderabad today, Harish Rao said Taraka Rama Rao has worked tirelessly to enhance Hyderabad's brand image by bringing the

prestigious Formula E race to the city. Harish Rao criticised Revanth Reddy's efforts to frame his leader with "illegal cases. SHANKAR

**ED:** The Enforcement Directorate issued fresh notices to BRS working president K.T. Rama Rao. The agency had previously asked the former minister to appear today, but requested a postponement due to his pending quash petition in the High Court. Following the dismissal of his petition by the High Court, the ED issued a fresh notice asking him to appear on January 16. DESK



**CASE:** The quash petition seeking dismissal of the case registered against Bharat Rashtra Samithi (BRS) Working President K.T. Rama Rao in formula E race case was rejected by Telangana High Court. Rama Rao is named as A1 in the case. The court was not inclined to extend the interim orders protecting him from arrest and also rejected his counsel's request to provide protection for one week from being arrested by ACB. Following the court's decision, both the Anti-Corruption Bureau and the ED intensified their investigation into the matter. In another development Telangana government has filed a caveat petition in Supreme Court. MIDDAY8

**CLASH:** A clash broke out between Youth Congress and BJP workers in Hyderabad after Congress activists attempted to storm the BJP State office in Nampally today. The youth Congress activists was protesting against remarks made by former BJP MP Ramesh Bidhuri. The activists allegedly pelted with stones at the party office leading to a scuffle between members of both parties. The confrontation escalated as BJP workers tried to block Congress activists, resulting in a physical altercation. A BJP worker sustained serious head injuries and was rushed to a nearby hospital for treatment. DESK 9

**VAISHNAW:** Information and Broadcasting Minister Ashwini Vaishnaw today launched the official calendar of the Union Government at Rail Bhawan. The theme of this year's calendar is "Jan Bhagidari se Jan Kalyan". During the event, Vaishnaw said calendar aligns with the government's motto of "Sabka Saath, Sabka Vikas." He said that each page highlights the unique impact the government has left on the people across sectors including Technology, Farmers and Agriculture, Poverty Alleviation, Women Empowerment, Infrastructure, Cleanliness and Hygeine through Swachh Bharat, as well as Sports and athletes. NSD 8

**NAGARIK SURAKSHA:** Centre has asked states and Union Territories to implement the provisions of Section 479 of Bharatiya Nagarik Suraksha Sanhita, 2023 to provide relief to under trial prisoners. This section provides relief to under trial prisoners by reducing number of people held in jail awaiting trial. Union

Home Ministry has written a letter to Chief Secretaries of all States and Union Territories in this regard. Under new rule, first-time offenders can be released on bond after serving one-third of maximum period of imprisonment. NSD 7



**HMPV:** Union Health Secretary Punya Salila Srivastava has emphasised that there is no cause of concern for public from the Human metapneumovirus - HMPV. During a virtual meeting with States and Union Territories, the Health Secretary reviewed the present situation of respiratory illnesses in India and the status regarding the HMPV cases along with public health measures for their management. The secretary has advised States to strengthen and review surveillance of Influenza-like illness (ILI) and severe acute respiratory infections (SARI). She assured that the country is well prepared for any potential surge in respiratory illness cases. The States have also been advised to enhance Information, Education, and Communication - as well awareness among the population regarding prevention of transmission of the virus. NSD 11

**SAGAR DAM:** State Irrigation Minister Uttam Kumar Reddy today directed the officials to speed up works on Nellikal lift irrigation project Phase _I and release water for upcoming Kharif season. He reviewed irrigation projects under Nagarjunasagar Constituency at Jalasoudha in Hyderabad. He asked the officials entrust IIT Roorkee to study cavities in the Nagarjuna Sagar dam with repairs to be undertaken based on its recommendations.. He also asked the officials to speed up the tender process High level and Low level canal and Link Canal works. The minister also said administrative approvals are given to Anumala check dam. Former Minister Kunduru Jana Reddy, Nalgonda MP Raghuveer Reddy, and MLA Jaiveer Reddy and senior officials among others attended. --------MSL 10

**SCIENCE EXHIBITION:** A state-level science three day exhibition began at SVKM's NMIMS School in Polepalli SEZ, Jadcherla Mandal, Mahabubnagar district. This three-day event will bring together students and teachers from all 33 districts of Telangana, with over 2,500 participants expected to attend. The exhibition aims to spark interest in science and technology among students. Participants will present innovative projects on various topics like nutrition, health, hygiene, transportation, organic farming among others. The event was inaugurated by State Health Minister Damodara Raj Narasimha along with R&BMinister Komatireddy Venkata Reddy. PTC/MBN 9

**RAID:** The Telangana Anti Corruption Bureau (ACB) carried out raids at Greenko offices at Madhapur in Hyderabad. The raid follows after summoning former minister KT Rama Rao for questioning in the Formula E Race 'scam' on January 9th. While raids were also carried out at the Ace NextGen office at Madhapur, Ace Urban Race, and Ace Urban Developers offices in Machilipatnam in Andra Pradesh were also searched. According to local reports, the ACB is carrying out raids on the Hyderabad and Andhra Pradesh premises of the company in relation to its donation of 41 crore rupees to the Bharat Rashtra Samithi (BRS) in the form of electoral bonds before the Formula E race deal. DESK 9

**HEADLINES**

1. The quash petition seeking dismissal of the case registered against Bharat Rashtra Samithi (BRS) Working President K.T. Rama Rao in formula E race case was rejected by Telangana High Court.
2. State Irrigation Minister Uttam Kumar Reddy directs officials to speed up works on Nellikal lift irrigation project Phase-I and release water for upcoming Kharif season.
3. Centre asks States and Union Territories to implement the provisions of Section 479 of Bharatiya Nagarik Suraksha Sanhita, 2023 to provide relief to under trial prisoners.
4. Union Health Secretary Punya Salila Srivastava says there is no cause of concern for public from the Human metapneumovirus - HMPV.

**ORDER**

CASE –HARISH – ED – RAID – UTTAM KUMAR - NAGARIK SURAKSHA -

**BREAK**

CLASH – KISHAN – HMPV – VAISHNAW – SCIENCE EXHIBITION – COLD WAVE – FOOD POISIONING – OTHER ITEMS IF ANY